


Dossier nº 85
Tricontinental: Institute for Social Research
February 2025

## COVER

Artwork by Kael Abello (Venezuela/Utopix and Tricontinental: Institute for Social Research).

# అధ్యయనమె ఆనందం

Dossier nº 85 | Tricontinental: Institute for Social Research
February 2025

# అధ్యయనమె ఆనందం


(సామాజిక పరిశోధనా సంస్థ 'ట్రైకాంటినెంటల్' రచన)

''రష్యా అంతా చదువుకోవడం నేర్చుకుంటోంది. రాజకీయాలు, ఆర్థిక శాస్త్రం, చరిత్ర ఒకటేమిటి అన్ని రకాల గ్రంథాలను చదివేస్తోంది. ఎందుకంటే ప్రతి నగరంలోనూ, పట్టణాల్లోనూ ప్రజలు తెలుసుకోవాలన్న తృష్ణతో ఉన్నారు. ప్రతి రాజకీయ పార్టీకి తన స్వంత వార్తాపత్రిక ఉంది. కొన్ని సార్లు ఒక్కో పార్టీ చాలా పత్రికలు నడుపుతోంది. వేలాది సంస్థలు లక్షలాది కరపత్రాలను పంచుతున్నాయి. సైన్యంలో, గ్రామాల్లో, ఫాక్టరీల్లో, వీధుల్లో అన్ని చోట్లా కరపత్రాల పంపిణీ కొనసాగుతోంది. విప్లవం ముందుకు రావడంతో అనేక ఏళ్లుగా విద్యకు దూరమైన ప్రజల్లో విద్యకోసం తృష్ణ విస్ఫోటనం చెందింది. ఒక్క స్మోల్నీ ఇన్‌స్టిట్యూట్ నుండే మొదటి ఆరుమాసాల్లో ప్రతి రోజూ టన్నుల కొద్దీ, కార్లలో, ట్రయిన్లల్లో సాహిత్యం బట్వాడా ఆయ్యేది. ఒక రకంగా సాహిత్యంతో నేల ఖాళీలేకుండా నిండిపోయింది. వేడిమీద ఉన్న ఇసుక నీటిని ఎలా అయితే పీల్చుకుంటుందో రష్యా సాహిత్యాన్ని అలా స్వీకరించింది. అవన్నీ కల్పిత కథలేం కాదు, లేక వక్రీకరించిన చరిత్రో, మత ప్రవచనాలో, లేక ప్రజలను తప్పుత్రోవపట్టించే చౌకబారు నవలలు, కథలో కాదు. ఆ సాహిత్యమంతా సామాజిక, ఆర్థిక సిద్ధాంతాలు, తత్వశాస్త్ర గ్రంథాలు, టాల్‌స్టాయ్, గొగోల్, గోర్కి

వంటి వారి రచనలు....''. 1919లో ప్రఖ్యాత అమెరికన్ జర్నలిస్టు జాన్ రీడ్ రిసిన 'ప్రపంచాన్ని కుదిపేసిన ఆ పదిరో-జులు' గ్రంథంలో చెప్పిన విషయాలివి.

అతి సామాన్యమైన శ్రామికజన విప్లవాలన్నీ కొత్త ప్రపంచా-న్ని సృష్టించే ఆరాటంలో సమాజపు సంకెళ్లు తెంచుకుని ముందుకు నడిచినవే. ప్రతి విప్లవం, అది నేరుగా సోషలి-స్టు విప్లవం గానీయండి, లేక జాతీయ విమోచనోద్యమం గానీయండి, ప్రాచీన సామాజిక కట్టుబాట్లను తెంచుకుని సామాజిక న్యాయంతో కూడిన కొత్త రూపాలను సంతరించు-కున్నదే. 20వ శతాబ్దంలో జరిగిన విప్లవాలన్నీ కార్మిక, కర్ష-కుల నాయకత్వంలో జరిగినవే (మెక్సికో,191; చైనా, 1911; ఇరాన్, 1905-11; రష్యా, మధ్య ఆసియా, 1917) కాబట్టి అవన్నీ కూడా భూస్వామ్య వ్యవస్థ కట్టుబాట్లను ఎలా ఛే-దించుకోవాలి అన్న అంశం మీద కేంద్రీకరించాయి. భూ రి-కార్డులను అర్ధం కాని భాషలో రాయడం, అకౌంటుపుస్తకాలు, వడ్డీ వ్యాపారుల, పూజారుల పుస్తకాలను అందుబాటులో లేకుండా చేయడం ద్వారా రైతాంగాన్ని దగా చేసి అణచి వేశారు. రైతాంగానికి చదువు అందుబాటులో లేకుండా చేయడం ద్వారా వారిని శక్తి హీనులుగా మార్చారు. ప్రపం-చంలోని పేద దేశాల్లో జరిగిన ప్రతి విప్లవంలోనూ పేద శ్రామిక ప్రజానీకం ఈ శక్తిని గురించి తెలుసుకున్నారు.

19వ శతాబ్దిలో ఈ దేశాలన్నిటిలో నెలకొని ఉన్న బూర్జువా సంస్కృతి చదవడం అనేది ఒక వర్గపు స్థాయిని సూచించే కొలబద్దగా మార్చుకున్నది. వ్యాపార పరమైన ముద్రణ కను-గొనడంతోబాటే పుస్తకాలు, వార్తా పత్రికలను అచ్చొత్తించ-




Artwork by Valentina Aguirre
(Venezuela/Utopix)

డం విపరీతంగా పెరిగినప్పటికీ అవన్నీ బూర్జువాలూ, కొన్ని సందర్భాల్లో పెటీ బూర్జువాల కోసం మాత్రమే ఉద్దేశింపబడ్డాయి. మెక్సికోలో బెనిటో జువారెజ్ అధ్యక్షుడుగా ఉన్న కాలంలో (1858-72) పాఠశాలలూ, ప్రచురణాలయాలు విస్తరించినప్పటికీ ఒక వార్తాపత్రిక ధర ఒక సామాన్య కార్మికుని లేదా రైతు రోజువారీ సగటు వేతనం కన్నా చాలా అధికంగా ఉండేది. రష్యా, మెక్సికో వంటి దేశాల్లో భూస్వామ్య ప్రభుత్వాల హయాంలోగానీ లేక భారత, లేక ఆఫ్రికాలోని అనేక దేశాల్లో గానీ కార్మికులు, కర్షకులు చదువుకోడానికి నామమాత్రపు అవకాశాలు మాత్రమే ఉండేవి. ఈ దేశాల్లో ట్రేడ్ యూనియన్, కమ్యూనిస్టు ఉద్యమాలు ప్రారంభమైన తరువాత మాత్రమే వాటి సంస్థలు వార్తాపత్రికలను, కరపత్రాలను విస్తృతం గా ప్రచురించడం ప్రారంభించాయి. వీటిని కార్మివర్గం, రైతాంగం చదవగలిగితే చదివేది, లేకుంటే చదవ గలిగే కామ్రేడ్స్ వారికి చదివి వినిపించేవారు. ఇటువంటి సమిష్టి అధ్యయనమే తొలి సాహిత్య పాఠశాలగా అవతరించింది.

మెక్సిలో విప్లవంలో


1910 మెక్సికో విప్లవ సమయంలో దేశంలోని కోటిన్నర మంది జనాభాలో కేవలం 22 శాతం మంది మాత్రమే అక్షరాశ్యులు. తరువాత 1920లో అల్వారో ఒబ్రెగాన్ అధ్యక్షునిగా ఎన్నికకు ముందు ఓ దశాబ్ద కాలం పాటు దేశం తీవ్రమైన కల్లోలంలో మునిగి పోయింది. ఒబ్రెగాన్ అధికారంలోకి

వచ్చాక ప్రజానుకూల సంస్కరణలు ప్రారంభించారు. గ్రామీణ పాఠశాలలను తెరవడం, టీచర్లకు శిక్షణ ఇవ్వడం, పబ్లిక్ లైబ్రరీలు, ఆర్ట్ స్కూల్స్ తెరవడం వంటి సాంస్కృతిక కార్యకలాపాల తోపాటు అప్పుడే చదువు ప్రారంభించిన వారికోసం కరపత్రాలు, పుస్తకాల ప్రచురణ ప్రారంభించారు. 1921లో జోస్ వాస్కోన్ సెలోస్‌ను విద్యాశాఖ మంత్రిగా నియమించడంతోపాటు ఆయనకు మెక్సికో సంస్కృతిని ప్రజాస్వామ్యీకరించేందుకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు అధ్యక్షుడు ఒబ్రెగాన్. ఈ లక్ష్యం చేరుకోవడం కోసం ప్రభుత్వం వేలాది గ్రామీణ పాఠశాలలను, టీచర్ ట్రైనింగ్ సంస్థలను నిర్మించింది. గ్రామీణ పాఠశాలల ఉపాధ్యాయుల వేతనాలను రోజుకు ఒకటి నుండి మూడు పెసోలకు (పెసో అనేది మెక్సికన్ కరెన్సీ) పెంచారు. ఈ పనులన్నీ చేయడం కోసం విద్యాశాఖ మంత్రి మెక్సికో కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలు ఎలీనా టోర్రెస్ క్యూల్లర్ సహాయం తీసుకున్నారు. ఆమె ఈ సాంస్కృతిక కేంద్రాలను మెక్సికో దేశమంతటా విస్తరించారు. ఒక్క దశాబ్దంలోనే నాలుగు వేల మంది టీచర్లకు శిక్షణ ఇప్పించారు. అప్పట్లోనే ఆమె విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టి లక్షలాది మంది విద్యార్థులకు పాఠశాలల్లోనే భోజనాలు ఏర్పాటు చేశారు.

వెస్కోన్‌సెలోస్ నాయకత్వంలో విద్యాశాఖ గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన లైబ్రరీలు ప్రారంభించడానికి నడుం కట్టింది. ఈ క్రమంలో విద్యాశాఖ లైబ్రరీలను నిర్మించడానికి నిధులు విడుదల చేయడమే కాకుండా, పిల్లలు, పెద్దలు చదువుకో-

డానికీ, వారికి (గ్రామీణ లైబ్రరీల్లో యాభై పుస్తకాలు, పట్టణ కేంద్రాల్లో వెయ్యి పుస్తకాలు) పంచడానికి పుస్తకాలు ముద్రించింది. గ్రామీణ రైతాంగం సాంస్కృతిక జీవనం మెరుగుపడ్డంతోపాటు వారి విజ్ఞానాన్ని పెంచడం కోసం విప్లవ ప్రభుత్వం ఇటువంటి చర్యలు తీసుకున్నది. ఈ పుస్తకాల్లో గ్రీకు శాస్త్రీయ గ్రంథాలతోపాటు మెక్సికో చరిత్ర, గృహ నిర్వహణ, వ్యవసాయ విజ్ఞానం తదితర అంశాలుండేవి. విద్యాశాఖ టీచర్లకు కూడా ''ఎల్ మీస్ట్రో'' (టీచర్) అనే ఒక మ్యాగజైన్ ప్రచురించేది. అందులో విద్యాబోధనా పద్ధతులు, విద్యలో కొత్తకొత్త ఆలోచనలు, పుస్తక సమీక్షలు వంటివి ఉండేవి. ప్రభుత్వం తీసుకున్న ఈ చొరవతోపాటు, 1934లో ఎకనామిక్స్ విద్యార్థులకు పుస్తకాలు పంచడం కోసం ప్రముఖ సామాజికవేత్త డేనియల్ కోసియో విల్లెగాస్ నేషనల్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఒక ఎకనామిక్స్ కల్చర్ నిధిని ఏర్పాటు చేశారు. ఈ నేషనల్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఇప్పుడు 'స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఆఫ్ ది నేషనల్ అటోనమస్ యూనివర్సిటీ ఆఫ్ మెక్సికో'గా రూపాంతరం చెందింది. ఈ సంస్థ తొలుత ఎకనామిక్స్ విద్యార్థులకు పుస్తకాలు పంచడం కోసం ప్రారంభమై తరువాతి కాలంలో మొత్తం లాటిన్ అమెరికా అంతటికీ పుస్తకాలు సరఫరా చేసే స్థాయికి ఎదిగింది.

మెక్సికన్ విప్లవం సంస్థాగతమైపోయి, దాని వర్గ లక్షణం మారిపోవడంతో సంస్కృతిని ప్రజాస్వామీకరించే పనిపై కేంద్రీకరణ తగ్గిపోయింది. శీఘ్రంగా పెరిగిన అక్షరాశ్యత కాస్తా 70 శాతం దగ్గర ఆగిపోయింది. ప్రభుత్వ విద్యావ్యవస్థ, ప్రభుత్వ




Artwork by Othman Ghalmi
(Morocco/Workers' Democratic Way)

లైబ్రరీ వ్యవస్థలు సాహిత్యం నాణ్యతను మరింత ముందుకు తీసుకుపోలేకపోయాయి. 1982 మెక్సికన్ రుణ సంక్షోభానికి దారితీయడానికి ముందు దేశంలో ఆర్థిక పరిస్థితులనుండి వచ్చిన ఒత్తిళ్ల వల్ల పాఠశాల విద్యకూ, లైబ్రరీలకూ నిధులు గణనీయంగా తగ్గిపోయాయి. మెక్సికో పాలకులు నయా`ఉ-దారవాదాన్ని అనుసరించడం ప్రారంభించడంతోనూ, దేశంలో ఏర్పడిన ఇతర పరిస్థితుల వల్లనూ సాహిత్యం మీద కేంద్రీక-రణ తగ్గిపోయింది. 1986లో లైబ్రరీల జనరల్ డైరక్టరేట్ ''లై-బ్రరీల్లో నా వేసవి శెలవులు'' అనే కార్యక్రమం ప్రారంభించింది. ఈ కార్యక్రమం వల్ల పది లక్షల మంది పిల్లలు, యువజనులు లైబ్రరీలు దర్శించి, అనేక సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొన్నా-రు. ఈ కార్యక్రమం క్రింద మెక్సిలో లైబ్రరీల్లో సాంస్కృతిక కా-ర్యక్రమాలు, సంగీతం, కథలు చెప్పే (స్టోరీ టెల్లింగ్) ఉత్సవా-లు నడుస్తాయి. 1993లో దేశంలో పాఠ్యాంశాల మార్పులో భాగంగా 1995లో విద్యా రంగంలో సంస్కరణలు తెచ్చారు. అందులో భాగంగా విద్యాశాఖ జాతీయ పఠనా కార్యక్రమాన్ని రూపొందించింది. తరువాత 2000 సంవత్సరంలో ఈ కా-ర్యక్రమానికి 'పాఠకుల దేశం' అనే పేరు పెట్టారు. ఈ కార్యక్ర-మం క్రింద ఏటా దేశంలోని పాఠశాలలు, లైబ్రరీలలో పంచడం కోసం 75 పుస్తకాలు ఎంపిక చేస్తారు.

సామాజిక న్యాయాన్ని సాధించడం, ప్రజల విజ్ఞానాన్ని పెంచేందుకు విద్యను ఒక పనిముట్టుగా ఉపయోగించుకో-వాలన్న లక్ష్యంతో 2008లో మెక్సికో జాతీయ పుస్తక పఠన

ప్రోత్సాహక కార్యక్రమం క్రింద ''మెక్సికో చదువుతోంది'' అన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెక్సిలో సాహిత్య పఠనా కార్యక్రమాల చరిత్రనూ, క్యూబా విప్లవంలో సాగిన ''అవును నేను సాధించగలను'' అన్న వయోజన విద్యా కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని మెక్సికో ప్రభుత్వం ''మెక్సికో చదువుతోంది'' కార్యక్రమాన్ని చేపట్టింది. లాటిన్ అమెరికా అంతటా ఇది పెద్ద ప్రభావం చూపించింది. 2009లో మెక్సికోకు చెందిన ఎకనామిక్ కల్చర్ ఫండ్ డైరెక్టర్ పాకో ఇగ్నాసియో టాయ్‌బో, అతనితోపాటు ప్రముఖ రచయిత పాలోమా సైజ్ టెజెరోలు కలిసి ''బ్రిగాడపరా లీరెన్ లిబెర్టాడ్'' అనే సంస్థను స్థాపించారు. ఇది పుస్తకాలను ఆన్‌లైన్‌లో పెడుతుంది. ప్రజలు వాటిని ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లేదంటే బుక్ ఫెయిర్‌లు, సాంస్కృతిక ఉత్సవాల్లో ఆయా పుస్తకాలను పొందవచ్చును. 'అధ్యయనమే ఆనందం'' అనేది తమ నినాదం అని పాలోమా సైజ్ టెజెరో చెప్పారు.

''నీకు మామూలుగా రాని అనేక ఆలోచనలు, విజ్ఞానం పుస్తక పఠనం వల్ల వస్తుంది. అది నిన్ను మరింత విమర్శనాత్మకంగా ఆలోచించగలిగేట్లు చేస్తుంది. నీ జీవితంలో ప్రతిరోజూ నిన్ను నీవు రక్షించుకోగలిగేట్లు చేస్తుంది. పుస్తక పఠనం నిన్ను మరింత అందంగా, ధనవంతునిగా చేయకపోవచ్చు. ఫలానా పుస్తకం చదివితే నీ జీవితంలో ఫలానా మేలు జరుగుతుంది అని ఎవరైనా అంటే అవన్నీ అబద్ధాలే. అలా ఏం జరగదు. దాని వల్ల నీవు విజ్ఞానిగా కూడా మారకపోవచ్చు. కానీ నీవు

ఒక పని ఎందుకు చేయాలి, ఎందుకు చేయకూడదు అన్న విషయంలో స్పష్టత మాత్రం ఇస్తాయి.'' అని ఆయన వివరించాడు.

## చైనా ప్రజలు తలెత్తుకోడానికి చదువు తోడ్పడింది


1911లో తిరుగుబాటుద్వారా చైనాలో క్వింగ్ రాజరికాన్ని కూలదోయడానికి ముందు ఆ దేశ జనాభాలో అత్యధిక భాగం ముఖ్యంగా మహిళలు నిరక్షరాశ్యతతో బాధపడేవారు. 20వ శతాబ్దం ప్రారంభంలో అక్కడ అక్షరాశ్యత కేవలం 10 నుండి 15 శాతం మాత్రమే ఉండేది. 1949లో చైనాలో విప్లవం వచ్చే వరకు అక్కడ అక్షరాశ్యత పరిస్థితిలో పెద్దగా మార్పు-లేదు. విప్లవానంతరం 1950వ దశకంలో మాత్రమే అక్షరా-శ్యత ఉరుకులు పరుగులతో అభివృద్ధి చెందింది. 1959 నాటికి అది 57 శాతానికి పెరిగింది. 2021 నాటికి చైనాలో వయోజన విద్యా రేటు 97 శాతానికి పెరిగింది. ప్రపంచంలోనే అత్యధిక అక్షరాశ్య తల్లో ఇది ఒకటి. గత ఏడు దశాబ్దాల్లో చైనా అక్షరాశ్యతలో సాధించిన విజయాన్ని ''మానవ జాతి చరిత్రలోనే ఏకైక మహత్తర విద్యా కృషి'' గా పేర్కొంటారు.

1949లో విప్లవం సాధించిన వెంటనే చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రజలను విద్యావంతులను చేయడానికి తీసుకున్న చొరవే ఈ విజయాలకు కారణం. దానికి ముందు జియాంగ్సి సోవియట్ (1931-34) లోనూ, యనాన్ సోవియట్ (1936-48) లోనూ గ్రామీణ ప్రజలను, వయోజనులను విద్యావంతులను గావించడానికి చేపట్టిన ప్రయోగాత్మక కార్యక్రమాల అనుభ-వాల ఆధారంగా విప్లవ ప్రభుత్వం దేశమంతటా అక్షరాశ్యతా

కార్యక్రమం చేపట్టింది. ''నిరక్షరాశ్యతను రూపుమాపకపోతే అభివృద్ధి లేదు'' అని సోవియట్ నేత వి.ఐ. లెనిన్ ఇచ్చిన పిలుపు మేరకు సోవియట్ యూనియన్‌లో చేపట్టిన అక్షరా-శ్యతా కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని చైనాలో కూడా ప్ర-జల్లో నిరక్షరాశ్యతా నిర్మూలన కార్యక్రమాన్ని విప్లవ ప్రభుత్వం చేపట్టింది. కమ్యూనిస్టు చైనా చేపట్టిన మొత్తం అక్షరాశ్య-తా కార్యక్రమాన్ని ఒక్క చోట చేర్చి వివరించడం కష్టరతమే అయినా మూడు అంశాలను మాత్రం చెప్పుకోవాలి.

1. చైనీస్ భాషలో ఒక లక్ష అక్షరాలుంటాయి. ప్రజలను అక్ష-రాశ్యులుగా మార్చడానికి ఇదో పెద్ద అడ్డంకి. 1955లో చైనా ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి ''చైనా రాత-పూర్వక భాషను సంస్కరించే కమిటీ''ని ఏర్పాటు చేసింది. ఇది అక్షరాలను లక్షనుండి తగ్గించి గ్రామీణ ప్రాంత వాసులకు 1,500కు పట్టణ వాసులకు 2,000కు కుదించింది. కనీస చదువుకు ఈ అక్షరాలు నేర్చుకోవాలని సూచించింది. 1958 నుండి ఈ సరళీకృత అక్షరాలను ఉపయోగించడం ప్రారం-భించారు.

మెక్సికో, రష్యాల్లో మాదిరిగానే చైనా విప్లవం కూడా గ్రామీణ, వయోజన విద్యపై కేంద్రీకరించింది. పెద్దలు చదువుమీద కేంద్రీకరించకపోతే పిల్లల్లో 'అధ్యయనమె ఆనందం' అన్న భావన సృష్టించడం సాధ్యం కాదు. అక్షరాలు నేర్చుకోవడమే చదువుకాదు, అక్షరాశ్యత అనేది గ్రామీణ ప్రజల జీవితాలు మెరుగుపరిచేదిగా, వారి ఉత్పాదకను మెరుగుపరిచేదిగా




Artwork by Junaina Muhammed
(India/Young Socialist Artists)

ఉండాలి అని చైనా నిరక్షరాశ్యతా నిర్మూలన కార్యక్రమంలో ప్రధాన నాయకుడైన లిన్ హాండా 1955లో పేర్కొన్నారు. దానికనుగుణంగానే ''నేర్చుకోవడం వర్తింపజేయడం కోసమే'' (లెర్నింగ్ ఫర్ అప్లయింగ్), ''ప్రాక్టికల్‌తో అనుసంధానించడం'' అనే సూత్రాలతో చదువులను పెంపొందించారు.

3. చివరిది, చైనా విప్లవం అక్షరాశ్యతా కార్యక్రమంలో ప్రభుత్వ లైబ్రరీలకు పెద్ద పీట వేసింది. 1949లో చైనా మొత్తంగా కేవలం 55 ప్రభుత్వ లైబ్రరీలుండేవి. విద్యను ప్రజాస్వామీకరించే కృషిలో భాగంగా విప్లవ చైనా ప్రభుత్వం గ్రామీణుల కోసం గ్రామాల్లోనూ, కార్మికులకోసం ఫాక్టరీల్లోనూ ప్రభుత్వ లైబ్రరీలు నిర్మించింది. 1956 నాటికి గ్రామాల్లోనే 1,86,960 లైబ్రరీలు నిర్మించింది.

ఇటువంటి కృషి వల్ల చైనా నిరక్షరాశ్యతను నిర్మూలించగలిగింది. కానీ ఇప్పుడు చైనా కొత్త సవాళ్లను ఎదుర్కొంటోంది. యువకులు, పిల్లలు టివీ, వీడియో స్క్రీన్లకు అతుక్కుపోతున్నారు. 2021లో అధ్యక్షుడు సి జిన్‌పింగ్ పిల్లలు వారానికి మూడు గంటలు మాత్రమే వీడియో గేమ్‌లు ఆడడానికి అనుమతివ్వాలని ప్రకటించారు. తల్లితండ్రులు, వీడియో గేమ్స్ పరిశ్రమ భాగాస్వామ్యంతో దీన్ని అమలు పరచాలని కోరారు. 2022లో ఆయన ''పఠనంపై తొలి జాతీయ మహాసభ''ను ప్రారంభిస్తూ పఠనం అనేది కేవలం విజ్ఞానాన్ని పొందడానికి మాత్రమే కాదు, విజ్ఞతను పెంపొందించుకునేం-

దుకూ, ఉన్నత మానవ విలువలను నేర్పించేందుకు కూడా అవసరం అని పేర్కొన్నారు.

''చైనా ప్రజలు ప్రాచీన కాలం నుండి పఠనానికీ, జ్ఞాన సముపార్జనకూ ప్రాధాన్యత నిచ్చారు. ప్రకృతిని అధ్యయనం చేయడం, నిబద్ధతతో ఆలోచించడం ద్వారా మన జ్ఞానాన్ని సరిదిద్దుకోవడం ద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవాలని చెప్పారు. ఈ ప్రాచీన స్ఫూర్తిని కొనసాగిస్తూ తమ సంస్కారాన్ని పెంపొందించుకోడానికీ, ఆత్మస్థైర్యాన్ని, స్వావలంబననూ పెంచుకోడానికీ చైనా ప్రజలకు నేడు పఠనం అనేది ఎంతగానో ఉపయోగపడుతుంది.

పఠనంలోనూ, విజ్ఞానాన్ని పెంచుకోవడంలోనూ పార్టీ సభ్యులు, అధికారులు ముందుండి ప్రజలను నడిపించాలని వారిని కోరుతున్నాను. మన పిల్లలంతా పుస్తకాలు చదవడాన్ని ఒక అలవాటుగా మార్చుకుని, చదవడంలో ఆనందం పొందుతూ, మంచి ఆరోగ్యవంతమైన పద్ధతిలో ఎదగాలని కోరుకుంటున్నాను'' అని పార్టీ ప్రధానకార్యదర్శి, దేశాధ్యక్షుడైన సి జిన్‌పింగ్ పిలుపు నిచ్చారు.

అదే సంవత్సరం షాంఘై లైబ్రరీ (తూర్పు బ్రాంచి)ని ప్రజల కోసం తెరిచారు. షాంఘై పుడాంగ్ జిల్లా సెంచరీ పార్కుకు ఎదురు రోడ్డులో ఉన్న ఈ లైబ్రరీని ప్రతిరోజూ వేలాది మంది సందర్శిస్తున్నారు. ముఖ్యంగా ఆదివారం సాయంత్రం వేళల్లో ఇది ప్రజలతో క్రిక్కిరిసి పోతుంది. ఈ సమయంలో చాలా వర్ధమాన దేశాల్లో పిల్లలు పార్కుల్లో ఆడుకోవడం చూస్తుంటాం.

ధనిక దేశాల్లో ఈ సమయంలో పిల్లలు సెల్‌ఫోన్ స్క్రీన్లకు కళ్ళు అప్పగించేస్తుంటారు. కానీ షాంఘైలో ఆ సమయంలో పిల్లలు పుస్తకాలు ముందేసుకుని, చాలా మంది తమ తండ్రులు, తల్లుల లేక తాతలు, నాయనమ్మలు, అమ్మమ్మల ఒళ్లో కూర్చుని పుస్తకాలు తిరగేస్తుంటారు.

ఈ లైబ్రరీలో కొద్ది భాగాన్ని మార్క్సిస్టు సాహిత్యానికి కేటా-యించారు. షెల్ఫ్‌లను ఒక క్రమపద్ధతిలో ఏర్పాటు చేశారు. కారల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగెల్స్, మావో జెడాంగ్, డెంగ్ సియావో పింగ్, సి జిన్‌పింగ్ ఇలా. ఈ లైబ్రరీలో అన్నిటికన్నా గుర్తుండిపోయే భాగం పిల్లల విభాగం. అనేక వరుసలుగా రం-గురంగుల పిల్లల పుస్తకాలుంటాయి, వాటి ముందు టేబుల్స్, రీడింగ్ బూత్స్, సోఫాలు ఉంటాయి. అవన్నీ పిల్లలను చదు-వుకోడానికి రారమ్మని ఆహ్వానిస్తుంటాయి. ఇక్కడ ప్రజలు, పిల్లలు, పెద్దలు కూడా చదువుకోడానికి (మానవ హక్కుల ప్రకటన 1948లోని 26 అధికరణం ప్రకారం) తమకు గల హక్కును వినియోగించుకుంటుంటారు. ఈ పద్ధతిలో చదు-వుకోవడం వల్ల ప్రజల్లో ముఖ్యంగా పిల్లల్లోనూ, యువతలో-నూ జ్ఞానతృష్ణ పెరుగుతుంది. ప్రజలకు తమ చరిత్రతోనూ, సంస్కృతితోనూ, భాషతోనూ, పూర్వీకుల కృషితోనూ సం-బంధాన్ని పెనవేస్తుంది.

## కేరళలో గ్రంథ సుగంధాలు

మన దేశంలో సిపిఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష ప్రజా-తంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) పరిపాలిస్తున్న కేరళ రాష్ట్రం-లో జనాభా 3.34 కోట్లు. మనం కేరళలోని ఏ పట్టణానికి, ఏ నగరానికి వెళ్లినా ప్రభుత్వ లైబ్రరీలు ప్రజల రాకపోకలతోనూ, పుస్తకాలు తీసుకుంటూ, చదువుతూ ఉండే వారితోనూ తొ-ణికిసలాడుతూ ఉంటాయి. రాష్ట్రంలో 9,000 ప్రభుత్వ లైబ్ర-రీలున్నాయి. కమ్యూనిస్టు ఉద్యమం ఈ రాష్ట్రంలో బలంగా వేళ్లూనికుని ఉండడం వల్ల ఇక్కడి ప్రజల్లో పుస్తక పఠన సంస్కృతి ఎక్కడ చూసినా కనిపిస్తుంది.

1920 దశకంలో బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా జరిగిన జాతీయోద్యమంలో అక్షరాశ్యత ఒక పెద్ద ఎజెండాగా ఉండేది. అక్షరాశ్యత ఉద్యమంలో ప్రజాలైబ్రరీలు అనేవి ఒక సాధనంగా మారాయి. బ్రిటిష్ ఇండియాలో కూడా ఉదార-వాద రాచరికాలు పాలించే సంస్థానాల్లో (ఉదాహరణకు, బరోడా నేటి వడోదర సంస్థానం) అక్షరాశ్యత పెంపుదలకు ప్రాధాన్యత నిచ్చారు.

భారత దేశంలోని గ్రంథాలయోద్యమ వ్యవస్థాపకుల్లో చాలా మంది తొలుత తమ ఇళ్లనే గ్రంథాలయాలుగా మార్చి ప్ర-జల్లో పఠనాశక్తి పెంచారు. కేరళలో గ్రంథాలయోద్యమానికి ఆధ్యుడైన ఎన్. పనిక్కర్ తాను ఇంటికి తెప్పించుకున్న పు-

స్తకాలు, వార్తాపత్రికలను తొలుత కొద్ది మంది నిరక్షరాశ్యులైన ధనికులకు బిగ్గరగా చదివి వినిపించేవారు. క్రమంగా పుస్తకాలు, పత్రికలను ఒక చిన్న గదిలో ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా అద్దెకు ఇచ్చేవారు. ఆవిధంగా తాను కేరళలో తొలి గ్రంథాలయాన్ని స్థాపించానని ఆయనే గతాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఒక సందర్భంలో చెప్పారు. ఇలాంటి వారెందరో తరువాతి కాలంలో స్వంత ఖర్చులతో గ్రంథాలయాలు స్థాపించారు. ఆ తరువాత అవన్నీ ప్రభుత్వ గ్రంథాలయవ్యవస్థలో భాగం అయిపోయాయి.

కేరళలో గ్రంథాలయోద్యమం ఇప్పటికీ చురుకుగా పనిచేస్తూ ప్రజల్లో పఠనాశక్తి పెంచడానికీ, విజ్ఞాన సముపార్జనకూ సజీవ సాధనంగా కొనసాగుతోంది. ఇటీవలి కరోనా మహమ్మారి సమయంలో రాష్ట్రంలో ప్రజల మధ్య సంబంధాలు కొనసాగించడానికీ, విద్యార్థుల చదువు ఆగిపోకుండా కొనసాగించడానికీ వామపక్ష ప్రభుత్వం గ్రంథాలయాలను ఎంతగానో ఉపయోగించుకుంది.

## తెలుగు నేలపై

నిజానికి కేరళలోనే కాదు ఆంధ్ర ప్రదేశ్‌తో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో జాతీయోద్య మంలో భాగంగా గ్రంథాలయా- లు ఈ విధంగానే ప్రారంభమయాయి. అవి జాతీయోద్య- మానికి ఊపు తీసుకురావడమే కాకుండా దేశంలో నిరక్షరా- శ్యతా నిర్యూలనకు తోడ్పడ్డాయి. మన రాష్ట్రంలో అక్షరాశ్యత సాధించడం, జాతీయోద్యమానికీ అందులో భాగంగా తెలుగు భాషా వికాసానికీ తోడ్పడ్డం మొదలైన లక్ష్యాలతో గ్రంథాల- యోద్యమం ప్రారంభించబడింది. అయ్యంకి వెంకట రమ- ణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, కళాప్రపూర్ణ పాతూరి నాగభూషణం తదితరులు గ్రంధాలయోద్యమ వ్యవస్థాపకు- లూ, మార్గదర్శకులు. భారతదేశంలోనే మొట్ట మొదటి గ్రం- థాలయ సంఘం 1914 లో విజయవాడ (నాటి బెజవాడ) లో స్థాపించబడింది. 1915 లో మొదటగా 'ఆంధ్ర గ్రంథా- లయాల సూచికను' సంకలనం చేసి ప్రచురించింది. గ్రంథా- లయోద్యమాన్ని ప్రజలలోకి తీసుకువెళ్ళే ఉద్దేశంతో స్థానిక గ్రంథాలయ పత్రిక ''గ్రంథాలయ సర్వస్వం''ను తెలుగులో సంఘం 1915 లో ప్రారంభించింది. ఈ ప్రాంతీయ భాషా పత్రిక భారతదేశంలోనే మొట్టమొదటి స్థానిక గ్రంథాలయ పత్రిక. భారతదేశంలోనే మొదటి ఆంగ్ల గ్రంథాలయ పత్రిక- ను ప్రచురించింది. ప్రజలలో గ్రంథాలయోద్యమం గురించిన

అవగాహన పెంపొందించుటకు సంఘం తీర్థయాత్రలను నిర్వహించింది. ప్రజలలో అవగాహన, జ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి ప్రపంచంలోనే మొట్టమొదటగా బోటు గ్రంథాలయాల సేవలను ప్రవేశపెట్టింది.

రాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమం గ్రామ గామాన గ్రంథాలయాలను స్థాపించి వయోజనుల్లో పఠనాశక్తినీ, విజ్ఞాన సముపార్జననూ పెంపొందించడానికి కృషి చేసింది. అటు జాతీయోద్యమంతోపాటు అందులో భాగంగా, సంస్కరణోద్యమం, ఆంధ్ర జాతి ఐక్యత, తెలుగు భాషా వికాసాలకోసం గ్రంథాలయోధ్యమం ఎంతగానో తోడ్పడింది.

## రెడ్‌బుక్ డే

2019 ఫిబ్రవరి 21 నాడు భారత దేశంలోని సిపిఐ-(ఎం) అనుబంధ వామపక్ష ప్రచురణ సంఘాలతో కూడిన 'ఇండియన్ సొసైటీ ఫర్ లెఫ్ట్ పబ్లిషర్స్'' ప్రారంభించిన ఒక కార్యక్రమం నేడు ప్రపంచ వ్యాపితంగా ''రెడ్ బుక్ డే''గా స్థిర-పడింది. ''కమ్యూనిస్టు ప్రణాళిక'' 171వ వార్షికోత్సవం, అం-తర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమ లక్ష్యం లౌకిక, సాంస్కృతిక, సోషలిసు భావజాలం ఆధారంగా సమిష్టి తత్వాన్ని రక్షించడం. రెడ్ బుక్ డే అతి వేగంగా అంతర్జాతీయ ప్రచురణ కర్తల దృష్టిని ఆకర్షించిం-ది. 2020 సంవత్సరం వచ్చే సరికి దక్షిణ కొరియా నుండి క్యూబా వరకు అనేక దేశాలకు చెందిన 30,000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రారంభించారు. 2024 రెడ్ బుక్ డే కార్యక్రమంలో ప్రపంచ వ్యాపితంగా ఇండోనీషియా నుండి చిలీ వరకు పది లక్షల మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పా-ల్గొన్నారు. (వీరిలో అయిదు లక్షల మంది కేరళలో పొల్గొన్నా-రు)

2020లో రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని తొలిసారిగా భారత దేశ సరిహద్దులు దాటి విస్తరించడం జరిగింది. ఆ ఏడాది తమిళ నాడులోని పట్టణాలు, చిన్న చిన్న పల్లెల్లో కూడా రైతు సంఘాలు, ట్రేడ్ యూనియన్ల సభ్యులు తమ గ్రామ, పట్టణ కూడళ్లలో గుండ్రంగా కుర్చీలు వేసుకు కూర్చుని ''కమ్యూని-




Artwork by Salvatore Carleo
(Italy/Potere Al Popolo!)

స్టు ప్రణాళిక'' చదివారు. బ్రెజిల్‌లో కార్నివాల్ ఉత్సవాల సందర్భంగా వ్యవసాయ కూలీ ఉద్యమ (ఎంఎస్‌టి) సభ్యులు ఒక చోట కూర్చుని ఒకరి తరువాత ఒకరు బిగ్గరగా చదవడం ప్రారంభించారు. నేపాల్ పర్వత ప్రాంతాల్లో వ్యవసాయ కూలీ సంఘం సభ్యులు తమ స్వంత రెడ్ బుక్స్‌పై చర్చించగా, టాంజానియా లోని భూమి లేని పేదలు అక్షరాశ్యత ప్రాధాన్యత గురించి చర్చించారు.

నాలుగేళ్ల తరువాత 2024లో క్యూబా రాజధాని హవానాలో జరిగిన పది రోజుల హవానా బుక్ ఫెస్టివల్‌లో ఫిబ్రవరి 21 నాడు రెడ్ బుక్ డే ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహించారు. కేరళలో చెమ్ పార్వతి అనే అమ్మాయి ఒక ''రెడ్ బుక్ డే వీడియో'' రూపొందించి తిరువనంతపురం మార్కెట్‌లలోనూ, వర్క్ షాపుల దగ్గర తన డ్యాన్సును ప్రదర్శించారు. అంతర్జాతీయ కార్మిక గీతం ఫ్రెంచ్ వెర్షన్‌కు అనుగుణంగా ఆమె నృత్య ప్రదర్శన చేశారు. ఆ నృత్య ప్రదర్శన చివరికి చెమ్మీ పార్వతి సముద్రపుటొడ్డున, ఎర్రని ఉదయించే సూర్యుని బ్యాక్ గ్రౌండ్‌లో కమ్యూనిస్టు పతాకాన్ని చేపట్టడంతో ముగుస్తుంది. ఈమె నిర్మించిన వీడియోతోపాటు ప్రపంచం నలుమూలల నుండి రెడ్ బుక్ డే ను కొనియాడుతూ కళాకారులు వేసిన డిజైన్స్ వచ్చాయి. ఆయా దేశాల్లోని ప్రజలు తమతమ ప్రదేశాల్లో ఉమ్మడి పఠనం చేసేట్లు ప్రోత్సహిస్తూ కళాకారులు చిత్రాలు వేశారు.

2020లో రెడ్ బుక్ డేను అంతర్జాతీయంగా నిర్వహించడా-


నికి సన్నాహాల్లో భాగంగా ఇండియన్ సొసైటీ ఆఫ్ లెఫ్ట్ పబ్లిషర్స్ (ఐఎస్ఎ-ల్‌పి) ప్రపంచంలోని వామపక్ష ప్రచు-రణ కర్తలతో అనేక సమావేశాలు నిర్వ-హించింది. ఈ సమావేశాల ఫలితంగా అంతర్జాతీయ యూనియన్ ఆఫ్ లెఫ్ట్ పబ్లిషర్స్ (ఐయుఎల్‌పి) ఏర్పడింది. ఇప్పుడు ఈ సంస్థలో 45 ప్రచురణ సంస్థలున్నాయి. ఐయుఎల్‌పి అనేది కేవలం రెడ్ బుక్స్ డే నిర్వహణ, ప్రోత్సాహం కోసం మాత్రమే కాకుండా మితవాద శక్తుల దాడులనుండి వామపక్ష ప్రచు-రణ కర్తలను రక్షించడం, హేతావాద, సోషలిస్టు భావజా-లాన్ని విస్తరింపజేయడం అనే లక్ష్యాలు కూడా పెట్టుకుంది. ఐయుఎల్‌పి ప్రచురణ కర్తలందరితో కలిసి అనేక పుస్తకాల-ను సంయుక్తంగా ప్రచురించింది. ఒకేరకమైన పుస్తకాన్ని ఏక కాలంలో అనేక భాషల్లో రుమేనియా నుండి ఇండోనీషియా వరకు ప్రచురిం చింది. వీటిలో చే గువేరా మీద, ప్యారిస్ కమ్యూన్ మీద ప్రచురించిన పుస్తకాలున్నాయి. రచయితలు, ప్రచురణ కర్తలపై దాడులు జరిగినప్పుడు వారికి మద్దతుగా ప్రకటనలు ఇచ్చింది.

Watch Chemm Parvathy's Red Books Day video:

కేరళ లైబ్రరీ ఉద్యమం రెడ్ బుక్ డే కార్యక్రమంలో పాల్గొం-టున్నది. రాష్ట్ర మంతటా ప్రభుత్వ లైబ్రరీల వద్ద ఆ రోజున గ్రంథ పఠనం చేయడమే కాదు, పాటలు పాడ్డం, నాటికలు

వేయడం వల్ల లక్షలాది మంది ప్రజలు హేతువాద, సోషలిస్టు స్ఫూర్తిని పొందుతున్నారు.
రెడ్ బుక్ డే అనేది ఒక విస్తృతమైన సాంస్కృతికోద్యమంలో భాగం. రచించేందుకు, ప్రచురించేందుకు ప్రజలకు ఉన్న హక్కుల రక్షణకు కృషి చేస్తుంది. హేతువాదాన్ని నిరోధించే ప్రస్తుత ఛాందసవాద భావజాలంపై పోరాడుతుంది. రెడ్ బుక్ డే అనేది కేవలం ఐయుఎల్‌పి పరిధికే పరిమితం కాకుండా పురోగామి శక్తులన్నిటికి ముఖ్యమైన తేదీగా మారేట్లుంది. ఎందుకంటే ఇప్పటికే ఐయుఎల్‌పి పరిధికి బయటనున్న వామపక్ష వాదులు, వ్యక్తులు, సంస్థలు రెడ్ బుక్ డే ను స్వీకరించాయి. ఈ దశాబ్దం చివరికి కోటి మంది ప్రజలు రెండ్ బుక్ డే జరుపుకుంటారని ఆశిద్దాం.

(స్వేచ్ఛానువాదం: ఎస్. వెంకట్రావు)




Artwork by Ingrid Neves
(Brazil/Tricontinental: Institute for Social Research)

# Notes

<?> John Reed, *Ten Days That Shook the World* (New Delhi: LeftWord Books, 2017), 53.

<?> Omar Martínez Legorreta, *Modernisation and Revolution in Mexico: A Comparative Approach* (Tokyo: United Nations University, 1989), 71.

<?> James Presley, 'Mexican Views on Rural Education 1900–1910', *The Americas* 20, no. 1 (July 1963): 64–71.

<?> Jacqueline Paola Ayala Zamora, *La obra educativa de José Vasconcelos* [The Educational Work of José Vasconcelos] (Mexico City: Universidad Pedagógica Nacional, 2005).

<?> José Vasconcelos, 'Education in Mexico: Present Day Tendencies', *Bulletin of the Pan American Union* 56, no. 3 (January–June 1923): 230–245.

<?> Patience Alexandra Schell, *Church and State Education in Revolutionary Mexico City* (Tuscon: University of Arizona Press, 2003); Lloyd Hughes, *Las misiones culturales mexicanas y su programa* [Mexican Cultural Missions and their Programme] (Paris: UNESCO, 1950); Martha Eva Rocha Islas, *Los rostros de la rebeldía. Veteranas de la Revolución Mexicana, 1910-1939* [The Faces of Rebellion: Women Veterans of the Mexican Revolution, (1910–1939)] (Mexico City: Secretaría de Cultura, 2016); Paco Ignacio Taibo, *Bolcheviques: historia narrativa de los orígenes del comunismo en México 1919–1925* [The Bolsheviks: A Narrative History of the Origins of Communism in Mexico 1919–1925] (Mexico City: Joaquín Mortiz, 1986).

<?> Louise Schoenhals, 'Mexico Experiments in Rural and Primary Education, 1921–1930', *Hispanic American Historical Review* 44, no. 1 (1 February 1964): 22–43.

<?> Elsa Margarita Ramírez Leyva, 'Mexico Reads: National Program for the Promotion of Reading and the Book' (paper presented at the World Library and Information Congress: 77th IFLA General Conference and Assembly, San Juan, Puerto Rico, 13–14 August 2011).

<?> Ángel Vargas, '"Leer te hace mucho más crítico y te da armas para defenderte todos los días": Paloma Saiz' ['Reading Makes You Much More Critical and Gives You Weapons to Defend Yourself Every Day': Paloma Saiz], *La Jornada*, 18 July 2024, https://www.jornada.com.mx/2024/07/18/cultura/a04n2cul.

<?> '"The Single Greatest Educational Effort in Human History"', *Language Magazine* (blog), 8 November 2024, https://www.languagemagazine.com/the-single-greatest-educational-effort-in-human-history/.

<?> Wang Yianwei and Li Jiyuan, *Reform in Literacy Education in China* (Geneva: UNESCO, International Bureau of Education, 1990).

<?> Glen Peterson, *The Power of Words: Literacy and Revolution in South China, 1949–1995* (Vancouver: University of British Columbia Press, 1997), 3.

<?> V. I. Lenin, 'The New Economic Policy', *Lenin Collected Works*, vol. 33, (Moscow: Progress Publishers, 1965), 78.

<?> Heidi Ross, with contributions from Jingjing Lou, Lijing Yang, Olga Rybakova, and Phoebe Wakhunga, *China Country Study*, background paper commissioned for the *Education for All Global Monitoring Report 2006: Literacy for Life* (2005), UNESCO, 2006/ED/EFA/MRT/PI/85.

<?> Peterson, *The Power of Words*, 85.

<?> Priscilla C. Yu, 'Leaning to One Side: The Impact of the Cold War on Chinese Library Collections', *Libraries and Culture* 36, no. 1 (2001): 256; Zhixian Yi, 'History of Library Developments in China' (paper presented at the 'Future Libraries: Infinite Possibilities', session 164, Library History Special Interest Group, International Federation of Library Associations and Institutions Conference, Singapore, 15–23 August 2013), https://library.ifla.org/id/eprint/143/1/164-yi-en.pdf.

<?> Xi Jinping, 'Full Text of Xi Jinping's Congratulatory Letter to the First National Conference on Reading', *China Daily*, 23 April 2022, https://www.chinadaily.com.cn/a/202204/23/WS6263ad99a310fd2b29e58dbf.html.

<?> State Planning Board, Government of Kerala, 'Population and the Macro Economy', in *Economic Review 2017* (Thiruvananthapuram: Government of Kerala, January 2018), accessed 12 January 2025, https://spb.kerala.gov.in/economic-review/ER2017/web_e/ch11.php?id=1&ch=11.

<?> Lawrence Liang and Aditya Gupta, *The Public Library Movement in India: Bedrock of Democracy and Freedom* (Public Resource, 2024), 54–55.

<?> P. Mohandas and Manu M. R., eds., *People Own Spaces: Emergence of Libraries in Kerala* (Kannur: Indian Library Congress, 2024).

<?> M. A. Rajeev Kumar, 'Bag Full of Joy and Wisdom', *The New Sunday Express*, 26 June 2022.

<?> 'Red Books Day Celebrated on Each Continent', Tricontinental: Institute for Social Research, 30 April 2020, https://thetricontinental.org/booklet-red-books-day/.

<?> Nitheesh Narayanan, Sudhanva Deshpande, and Vijay Prashad, 'Red Books Day 2024', *Peoples Democracy,* 3 March 2024, https://peoplesdemocracy.in/2024/0303_pd/red-books-day-2024.

<?> International Union of Left Publishers, 'Who We Are', https://iulp.org/about.

<?> For a full list, see 'Books', Tricontinental: Institute for Social Research, https://thetricontinental.org/books/.

<?> Georgii Nikolaevich Serebrennikov, *The Position of Women in the USSR* (London: Victor Gollancz, 1937), 81.t

Attribution-NonCommercial 4.0
International (CC BY-NC 4.0)

This publication is issued under a Creative Commons Attribution-NonCommercial 4.0 International (CC BY-NC 4.0) license. The human-readable summary of the license is available at https://creativecommons.org/licenses/by-nc/4.0/.

Tricontinental: Institute for Social Research
*is an international, movement-driven institution focused on stimulating intellectual debate that serves people's aspirations.*
www.thetricontinental.org

Instituto Tricontinental de Investigación Social
*es una institución promovida por los movimientos, dedicada a estimular el debate intelectual al servicio de las aspiraciones del pueblo.*
www.eltricontinental.org

Instituto Tricontinental de Pesquisa Social
*é uma instituição internacional, organizada por movimentos, com foco em estimular o debate intelectual para o serviço das aspirações do povo.*
www.otricontinental.org